05ATP29_05ATP29.qxd 29-01-2026 PM 11:30 Page 1



## మహిళ సమాఖ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్ శివరామకృష్ణ

**తాడిపత్రిటౌన్, జనవరి 29 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం అనంత సత్యసాయి మహిళ సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని పట్టణ మహిళ సమాఖ్య ఒబిలు, ఆర్‌పిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ శివరామకృష్ణ మాట్లాడుతూ ఎస్ఐఎఫ్ సమావేశాలు, టిఐఎఫ్ సమావేశాలు క్రమం తప్పకుండా ప్రతి నెలా నిర్వహించాలన్నారు. అలాగే పుస్తక నిర్వహణ గురించి, స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ, తదితర మెప్మా కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల గురించి తెలియచేశారు. అదేవిధంగా ఆర్‌పిల పనితీరును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి విశ్వజ్యోతి, రీజినల్ కో ఆర్డినేటర్ సావిత్రి, ఐబి భవాని, మున్సిపల్‌వైస్‌చైర్మన్ షెక్షావలి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతినెలా పౌరహక్కుల దినోత్సవం నిర్వహించండి

**యాడికి, జనవరి 29 ప్రభాతవార్త**



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

మండలంలోని ఆయా గ్రామాల్లోని ఎస్‌సి కాలనీల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ నాయకులు గురువారం తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ మేరకు ప్రతినెలా 25 నుంచి 30వ తేదీలోపు మండలంలోని ఎస్‌సి, ఎస్‌టి కాలనీల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని, ప్రభుత్వ రంగాల్లో ఉండే మండల స్థాయి అధికారులు, విద్యాధికారులు, వైద్య అధికారులు పాల్గొని ప్రజలకు భరోసా ఇవ్వాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు కోరారు. పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం వలన ప్రజలకు ప్రతి ఒక్కరిలో చట్టం మీద అవగాహన పెరిగి ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించే వెసులుబాటు ఉంటుందని, వారి హక్కులు ప్రతి ఒక్కటి వినియోగించేలా తగు చర్యలు తీసుకుంటారని వారన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారి ఈ అవ గాహన సదస్సులో పాల్గొని పల్లెనిద్ర చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు పాతకుట్ల బాలు, నల్లప్ప, శ్రీనివాసులు, సాగర్, మనోజ్, దేవిడ్, చంద్రశేఖర్, చిన్నయేసు, పాల్గొన్నారు.

## రహదారి భద్రత ప్రమాణాలు పాటించాలి



రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**పెద్దవడుగూరు, జనవరి 29 ప్రభాతవార్త**

వాహనదారులు రహదారి భద్రత నియమాలను పాటించాలని పెద్దవడుగూరు సిఐ రామసుబ్బయ్య పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులు భద్రతా ప్రమాణాలు పాటిస్తే ప్రమాదాలు జరగకుండా వుంటాయన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్, ఫోర్‌వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ తప్పక ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. అతివేగంగా డ్రైవింగ్ చేయరాదని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. అనంతరం రోడ్డు భద్రతకు సంబంధించి పోస్టర్లు, స్టిక్కర్లను ఆవిష్కరించారు. అలాగే ఆటో డ్రైవర్లకు యూనిఫాం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగాలకు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన వారితో అధ్యాపకులు

**తాడిపత్రిఅర్బన్, జనవరి 29 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని ఆటోనగర్ వద్ద వున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం ప్రాంగణ నియామకాలు చేపట్టారు. ఇందులో భాగంగా చెన్నైకి చెందిన రాయల్ ఎంఫిల్డ్ కంపెనీ వారు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఇందులో 47 మంది ఇసిఇ విద్యార్థులు, 14 మంది ట్రిబుల్ ఈ విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివరామకృష్ణ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఎం,శివరామకృష్ణ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సునీల్‌కుమార్, అధ్యాపకులు వీరాస్వామి, కార్తికేయశర్మ, రాజేంద్రప్రసాద్, వసంతకుమారిలు అభినందించారు.

## పాదయాత్రకు సంఘీభావం తెలిపిన సిపిఐ నాయకులు

**తాడిపత్రిటౌన్, జనవరి 29 ప్రభాతవార్త**



పాదయాత్రలో పాల్గొన్న సిపిఐ నాయకులు

మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి చేపట్టిన పాదయాత్రకు సిపిఐ నాయకులు సంఘీభావం తెలిపారు. గాంధీ సందేశ యాత్ర పేరిట నీలకంఠాపురం నుండి హిందూపురం వరకు యువతకు గాంధీ సందేశం ఇస్తూ రఘువీరారెడ్డి పాదయాత్ర చేపట్టడం జరిగింది. ఈ పాదయాత్రలో తాడిపత్రి పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవియాదవ్ మడకశిర మండలంలోని తడికలపల్లి గ్రామంలో గురువారం పాల్గొని రఘువీరారెడ్డి చేపట్టిన పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాడిపత్రి పట్టణ సహాయ కార్యదర్శులు శ్రీరాములు, నాగేంద్ర, శ్రీనివాసులు, రంగస్వామి పాల్గొన్నారు.

## నేడు ప్రజా వేదిక

**యల్లనూరు, జనవరి 29 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం సంబంధించి బహిరంగ ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కరుణసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19వ విడత సామాజిక తనిఖీ బృందం అన్ని గ్రామ పంచాయతీల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి గత ఏడాది నవంబర్ 27 నుండి ఈ ఏడాది జనవరి 23 వరకు జరిగిన పనులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ సామాజిక తనిఖీలో వెల్లడైన అంశాలపై ప్రజా వేదికలో చర్చించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఏపి రైతు సంఘం డైరీ, రైతు లోకాల పత్రికలు ఆవిష్కరణ



డైరీ, పత్రికలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**యాడికి, జనవరి 29 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతుల సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహిస్తూనే మరోవైపు రైతాంగానికి సంబంధించిన వ్యవసాయంలో వచ్చే మార్పులు నివారణ రైతులకు ఉపయోగపడే అనేక కథనాలతో ప్రతి సంవత్సరం విడుదల చేస్తున్న రైతు డైరీ రైతు లోకాల పత్రికలను గురువారం మండలంలోని వేములపాడు గ్రామంలోని వికె వ్యవసాయ క్షేత్రంలో సిపిఐ సీనియర్ నాయకులు వికె ప్రదీప్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, ఓబిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, తూట్రాళ్లపల్లి మాజీ సర్పంచు శ్యాంసుందర్ నాయుడు, రైతు సంఘం సిపిఐ నాయకులు రైతులతో కలిసి వాటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో రైతులు అనేక కష్టాలను ఓర్చి పంటలు పండిస్తుంటే పంట చేతికి వచ్చే సమయంలో గిట్టుబాటు ధర లేక మార్కెట్ సౌకర్యం అందుబాటులో లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దళారులు కుమ్మక్కై పంటల ధరలను అమాంతం తగ్గించి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారన్నారు. కరువు ప్రకృతి వైపరీత్యాలను జయించి పంటలు పండించిన రైతులకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోతుంటే ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యాడికి కాలువకు కమ్యూనిస్టు పోరాటయోధుడు వికె ఆదినారాయణరెడ్డి పేరు పెట్టాలని, రాయలచెరువు చెరువును పూర్తిస్థాయిలో నింపి యాడికి కాలువకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి పిల్ల కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు విడుదల చేయాలన్నారు. ఎమ్మెల్యే చొరవతో ముళ్ళ పొదలతో ఉన్న యాడికి కాలువను శుభ్రం చేయించడం రాయలచెరువు వరకు నీటిని తీసుకురావడం పట్ల ఎమ్మెల్యే జె.సి అస్మిత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సిపిఐ నాయకులు రామసుబ్బారెడ్డి, రంగారెడ్డి, పెద్దకుళ్లాయిరెడ్డి, సాంబశివుడు, ఆదినారాయణరెడ్డి, హనుమంతరాయుడు, మారుతిప్రసాద్, హాజీవలి, ప్రబోధరెడ్డి, రసూల్, పెద్ద పుల్లారెడ్డి, వెంకటరమణ, మల్లికార్జున, ఇబ్రహీం, రైతులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

**తాడిపత్రిఅర్బన్, జనవరి 29 ప్రభాతవార్త**



డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సిఐ

రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని పలువురు ఆటో, లారీ డ్రైవర్లకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ వాహనదారులకు కంటిచూపు బాగుండాలన్నారు. కంటిచూపు బాగుంటేనే ప్రమాదాలు చోటు చేసుకోకుండా వుంటాయన్నారు. అలాగే డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. అతి వేగం ప్రమాదకరమన్నారు. నిర్ధేశించిన వేగంతోనే వెళ్లాలని సిఐ వాహన డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## 10 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

**- రూ.1.60,600 నగదు, 11 సెల్‌ఫోన్లు స్వాధీనం**



జూదరులను చూపుతున్న సిఐ

**తాడిపత్రిఅర్బన్, జనవరి 29 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామ సమీపంలోని పెన్నానది ఒడ్డున వున్న చీనీతోటలో పేకాట ఆడుతున్న వారిని గురువారం అరెస్ట్ చేసినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు, తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి ఉత్తర్వుల మేరకు ఎస్ఐ ధరణిబాబు, సిబ్బందితో కలిసి దాడులు జరిపి పేకాట ఆడుతున్న కూరంగాళ్ళ పెద్దన్న, కొప్పోల్ల గాజుల హరికృష్ణ, జక్కిలేటి లక్ష్మినారాయణ, దేవర నాగసుబ్బ, చిల్లర శ్రీనివాసులు, ముస్టురు రాజశేఖర్‌రెడ్డి, నంబాల వెంకటభాస్కర్, శీలం సుంకన్న, యల్లనూరు అనిల్‌కుమార్, చల్లా సూర్యనారాయణలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1,60,600 రూపాయల నగదుతో పాటు 11 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100కు గాని, తాడిపత్రిరూరల్ పోలీసులకు గాని తెలియజేయాలని సిఐ పేర్కొన్నారు.

## లక్ష్మీచెన్నకేశవస్వామికి పంచామృతాభిషేకాలు

**పెద్దవడుగూరు, జనవరి 29 ప్రభాతవార్త**

పెద్దవడుగూరు మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామికి అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి మహామంగళహారతి నిర్వహించారు. అలాగే తులసి అర్చన, విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయణం గావించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## షిరిడిసాయినాథునికి పంచామృతాభిషేకాలు

**పెద్దపప్పూరు, జనవరి 29 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నపప్పూరులో వెలసిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు అర్చకులు పంచామృతాభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ముద్దాయిల అరెస్టు డిమాండ్ కు తరలింపు

**డి.హిరెహాళ్ జనవరి 29 ప్రభాతవార్త**

ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ఇనుము క్రషింగ్ యూనిట్ పరిధిలోని వాహనాల తుక్కు దొంగలించిన కేసులో ముగ్గురు ముద్దాయిలను అరెస్టుచేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్.ఐ.గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం డి.హిరెహాళ్ మండలం ఓబులాపురం చెక్ పోస్టు వద్ద ముగ్గురు ముద్దాయిలను అరెస్టుచేసి కళ్యాణదుర్గం కోర్టుకు హాజర పరచగ జడ్జ్ 15 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై చెప్పారు. ముగ్గురు ముద్దాయిలు కర్ణాటక తోరణగల్లు ప్రాంతానికి చెందిన వ్యక్తులని ఎస్ఐ తెలిపారు.

## దేశ వ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఏఐటియుసి నాయకులు

**కదిరి,జనవరి29, ప్రభాతవార్త**

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజినేయులు పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ కార్మికులతో కలిసి ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మధు నాయక్, మున్సిపల్ యూనియన్ నాయకులు నాగరాజు, సూరిలు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు ఇప్పటికైనా తప్పు తెలుసుకోవాలి

**- టిడిపి మండల కన్వీనర్ శంకరవీర ప్రసాద్**



శుద్ధి కార్యక్రమంలో మాట్లాడుతున్న టిడీపీ నాయకులు

**తలుపుల,జనవరి29, ప్రభాతవార్త**

తలుపుల మండల కమిటీ, శ్రీరామా దేవాలయము వద్ద టిడిపి మండల కన్వీనర్ శంకరవీరప్రసాద్ ఆధ్వర్యంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీడిపి కన్వీనర్ మేడ శంకర్, బిసి సెల్ గంగరాజు, మాజీ కో కన్వీనర్ రాజారెడ్డి మాట్లాడుతూ గత 2019 -24 మధ్య తిరుమలలో లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేయడం నిజమే అని సుప్రీంకోర్టు నియమించిన సిబిఐ సిట్ నిర్ధారించడం జరిగిందని, గత వైసిపి పరిపాలన మొత్తం అవినీతి తో నే సాగిందని, ఇప్పటికైనా వైసీపీ నాయకులు తమ తప్పు తెలుసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో తలుపుల మండల కన్వీనర్ మేడా శంకర్, మాజీ మండల కన్వీనర్ ముబారక్, మండల ప్రధాన కార్యదర్శి కొమ్మెర క్రిష్ణ,క్లస్టర్ ఇంచార్జ్ లు గంగరాజు, నారాయణ రెడ్డి, మాజీ కో కన్వీనర్ రాజా రెడ్డి,మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయచంద్ర,జిల్లా బీసీ సెల్ గంగరాజు, సర్పంచ్ శ్రీరామిరెడ్డి, బిజెపి వెంకటేష్,చౌదయ్య మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రఘునాథ్ రెడ్డి, కొత్తచెర్వు చెర్మెన్ రాజారెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, యూనిట్ ఇన్చార్జి రామాంజనేయులు, శ్రీశైలం రమణ, రామ్మోహన్, ఖాదర్ బీ, కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన తహశీల్దార్‌గా టిఆర్ మురళీకృష్ణ



**తనకల్లు, జనవరి 29 ప్రభాతవార్త**

తనకల్లు మండల నూతన తహశీల్దార్‌గా టిఆర్ మురళీకృష్ణ గురువారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కదిరి నుండి తనకల్లుకు బదిలీపై రావడం జరిగింది. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ షాబుద్దీన్ పుట్టపర్తికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ టిఆర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున, విఆర్‌ఓలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## అశ్వత్థనారాయణస్వామికి విశేషపూజలు

**పెద్దపప్పూరు, జనవరి 29 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన అశ్వత్థంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీఅశ్వత్థనారాయణస్వామికి అర్చకులు పంచామృతాభిషేకాలు అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అలాగే చక్రభీమలింగేశ్వరునికి అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మహామంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్ పాల్గొన్నారు.

## కమనీయం శ్రీరంగనాథుని కళ్యాణం

**తాడిపత్రిరూరల్, జనవరి 29 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం ఆలూరు కోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి కళ్యాణం గురువారం కన్నుల పండువగా జరిగింది. మాఘ మాసం భీష్మ ఏకాదశిని పురస్క రించుకుని అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్‌శర్మలు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగ నాథస్వామి కళ్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి సా ్వమివారికి కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కళ్యాణోత్సవాన్ని వీక్షించారు. అనంతరం భక్తులు నిత్యాన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, సిబ్బంది కాశీ, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేస్తున్న ఎస్సై

**ఓబుళదేవరచెరువు, జనవరి 29, ప్రభాతవార్త**

మండలంలోని తంగేడుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్సై మల్లికార్జునరెడ్డి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగించారు. ఫోక్సో, బాల్యవిహహాల నియంత్రణ, మహిళల రక్షణతో పాటు దయల్ 100/112, మహిళా హెల్పలైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ క్రైమ్ 1930 నంబర్లపై క్లుప్తంగా విద్యార్థులకు ఎస్సై వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కలిగించారు. కార్పెంటర్ లక్ష్మినారాయణ పదవ తరగతి విద్యార్థులకు అట్టలు, పెను న్నలు సమకూర్చగా ఎస్సై విద్యార్థులకు అందచేశారు. సేవా కార్యాక్రమాల్లో తన వంతు సహకారం అందిస్తున్న మల్లెల రమేష్‌ను ఎస్సై అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తిరుపాలు, పిఈటి రాజేష్, గ్రామస్తులు కిష్టప్ప, పోలీస్ సిబ్బంది లోకేష్, శంకర్, మహిళీ పోలీస్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల్లో పారిశుధ్యం, పన్నుల వసూళ్లు, స్వామిత్వ పనులు గడువుల్లో పూర్తి చేయాలి



పంచాయతీ అభివృద్ధి అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న డిపిఓ.

**అనంతపురం రూరల్, జనవరి 29 ప్రభాతవార్త**

జిల్లాలోని అనంతపురం డివిజన్ పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శుల కోసం డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పంచాయతీ అధికారి నాగరాజ నాయుడు, డి ఎల్ పి ఓ విజయ్ కుమార్, మరియు డిడిఓ నాగ శివలీల హాజరై గ్రామ పంచాయతీల్లో అమలు చేయాల్సిన ముఖ్య కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలు ఎస్ డబ్ల్యు పి సి సక్రమంగా జరుగుతున్నాయా లేదా అన్నది తెలుసుకునేందుకు ప్రభుత్వం తరపున ప్రజలకు వై వి ఆర్ ఎస్, కాల్స్, చేయబడుతున్నాయని అధికారులు తెలిపారు. కాబట్టి గ్రామస్థాయిలో పారిశుధ్యపనులుసమర్థవంతంగా అమలు అయ్యేలా కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ లో కూడా ఫిబ్రవరి నెలలో ఐ వి ఆర్ ఎస్ సర్వే లో 80 ప్రగతి వచ్చేలా పని చేయాలన్నారు. హౌస్ ట్యాక్స్ వసూళ్లను వేగవంతం చేసి నిర్ణీత గడువుల్లోపు 100 శాతం వసూలు చేయాలన్నారు. అలాగే స్వామిత్వ స్వామిత్వ సర్వే లో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే గ్రామ పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న లైబ్రరీ సెస్ మొత్తాలను బకాయిలు లేకుండా లైబ్రరీ శాఖకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు నిర్ణీత లక్ష్యాలను నిర్ణీత గడువులోపు సాధించేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. హౌస్ ట్యాక్స్ వసూళ్ల మార్గదర్శకాలు జనవరి 31లోపు రూ.50, వేలు లోపు డిమాండ్ ఉన్న గ్రామపంచాయతీలు 100 హౌస్ ట్యాక్స్ వసూళ్లు పూర్తి చేయాలని, ఫిబ్రవరి 2 లోపు రూ.50, వేలు నుంచి రూ. లక్ష వరకు డిమాండ్ ఉన్న గ్రామపంచాయతీలు 100 వసూళ్ల పూర్తి చేయాలి. మిగిలిన గ్రామ పంచాయతీలు 70 పూర్తిచెయ్యాలన్నారు. ఫిబ్రవరి 14 లోపు మిగతా అన్ని గ్రామ పంచాయతీలు హౌస్ ట్యాక్స్ వసూళ్లపూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైందవ మతాన్ని దెబ్బతీయాలని చూస్తే మీ పతనం తప్పదు

**జగన్‌రెడ్డి, వైసీపీ నాయకులపై టీడీపీ నాయకులు ఆగ్రహం**



తిరుమల లడ్డును కల్తీ చేసిన వారిని శిక్షించాలని కోరుతూ ర్యాలీ చేస్తున్న టిడిపి నాయకులు.

**అనంతపురం రూరల్, జనవరి 29 ప్రభాతవార్త**

హైందవ మతాన్ని దెబ్బతీయాలని చూస్తే జగన్ రెడ్డికి మరింత పతనం తప్పదని అనంతపురం రూరల్ టీడీపీ నాయకులు హెచ్చరించారు. తిరుమల లడ్డూని జంతువుల కొవ్వుతో కల్తీ చేశారని సిట్ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో వారు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచనల మేరకు బసవతారక నగర్ లోని ఆంజనేయ స్వామి గుడిలో పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైసీపీ చేసిన పాపాన్ని క్షమించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో హిందువుల మనోభావాలు తీసే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా హిందువులంతా పవిత్రంగా భావించే తిరుమలలో కూడా అనేక అపచారాలు చేశారన్నారు. తిరుమల లడ్డూని జంతువుల కొవ్వుతో తయారు చేసి.. ఎంతో మంది భక్తులన మనోభావాలు దెబ్బతీశారన్నారు. గతంలో కూడా వైఎస్ రాజశేఖర్ రెడ్డి తిరుపతిలో ఏడు కొండలు కాదు, రెండు కొండలే అన్నారన్నారు. ఆ తర్వాత ఏం జరిగిందో ప్రజలంతా చూశారన్నారు. ఇప్పుడు జగన్ని రెండు నామాల తరహాలో 11సీట్లకు పరిమితం చేశారని.. ఇలాగే వ్యవహరిస్తే మరింత పతనం చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ తిరుపాల్ నాయక్‌కు సన్మానం



ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**నల్లచెరువు, జనవరి : 29 ప్రభాతవార్త**

నల్లచెరువు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉత్తమ అవార్డు గ్రహీతలకు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా అవార్డు పొందిన బి.తిరుపాల్ నాయక్, ఉత్తమ ఏం.ఐ.ఎస్ గా అవార్డు అందుకున్న ఖాదర్ వలీ, అలాగే మెసెంజర్ మల్లికార్జునలను ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సత్కరించారు. ఇందులో బాగంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఏం.ఈ.ఓ బి.తిరుపాల్ నాయక్ పనిపట్ల నిబద్ధతతో, అందరినీ కలుపుకుంటూ సమర్థంగా విధులు నిర్వహించే అధికారి అని కొనియాడారు స్వయంగా కష్టపడుతూ, ఇతరులను కూడా నొప్పించకుండా పని చేయించగల నాయకత్వ లక్షణాలు ఆయనకు ఉన్నాయని తెలిపారు. అలాగే ఏం.ఐ.ఎస్ ఖాదర్ వలీకి లభించిన అవార్డు ఆయన నిరంతర కృషికి లభించిన సముచిత గుర్తింపని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏం.ఈ.ఓ-2 శ్రీ చెన్నకేశవ కుమార్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉబిచర్ల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, కేజీబీవీ పాఠశాల ఎస్.ఓ శిరీష, నల్లచెరువు మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 5న ఎరదొడ్డి గంగమ్మ ఆలయంలో బహిరంగ వేలం

**కదిరి, జనవరి 29 ప్రభాతవార్త**

కదిరి రూరల్ మండలంలోని ఎరదొడ్డి గంగమ్మ ఆలయంలో ఫిబ్రవరి 5న వివిధ హక్కులకు సంబంధించి బహిరంగ వేళం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.నరసింహరాజు, గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో ఆలయంలో టెంకాయలు, పూజా సామాగ్రి, పూలహారాలు విక్రయించుట, కూల్‌డ్రింక్స్, చిల్లర అంగడి, గాజులు విక్రయించు అంగడి, ఐస్‌క్రీం, చెరుకు రసం, బొమ్మలు దారాలు విక్రయించే హక్కుకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తామన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు రూ.50వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు. చెక్కులు, డిడిలు చెల్లుబాటు కావన్నారు. దేవస్థానంలో గతంలో అప్పుప, ఇతరాత్ర లావాదేవీలు ఉన్నవారు వేలంలో పాల్గొనరాదని, హెచ్చుపాటదారులు పాట ముగిసిన వారు 1/2వ వంతు చెల్లించి రషీదు తీసుకోవాలని, అట్లు చెల్లించని యెడల వేలం పాటను రద్దు చేసి రెండోసారి వేలం వేయడం జరుగుతుందని, వేలంలో మొదటిపాట కంటే తక్కువ వచ్చిన యెడల సదరు నష్టంనకు మొదటి పాటదారుడు బాధ్యుడని, అతడు చెల్లించిన డిపాజిట్ ఆలయం వారు స్వాధీనం చేసుకుంటారన్నారు. వేలం హక్కు కాల పరిమితి 1-3-2026 నుంచి 28-2-2027 వరకు మాత్రమే పాటదారులకు హక్కు కలదని, బినామి పేర్లతో పాడుటకు, సబ్‌లీజులు ఇవ్వడానికి ఆలయ నిబంధనలు ఒప్పుకోవన్నారు. ఈ అవకాశాన్ని దుకాణాదారులు సద్వినియోగం చేసుకుని ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

06ATP27_06ATP27.qxd 29-01-2026 PM 10:47 Page 1



## నాలుగు నెలల కమీషన్ బకాయిలు వెంటనే చెల్లించండి

**- డీఎస్ఓ, సివిల్ సప్లయిస్ డీఎంకు విన్నవించిన రేషన్ డీలర్ల సంఘం**

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త



డీఎస్ఓ వెంకటేశులుకు వినతిపత్రం అందిస్తున్న రేషన్ డీలర్ల సంఘం నాయకులు

నాలుగు నెలలుగా నిత్యవసరాల పంపిణీ కమీషన్ బకాయిలు అందక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే చెల్లించేదుకు చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా రేషన్ డీలర్ల సంఘం కోరింది. జిల్లా కేంద్రం అనంతపురంలో గురువారం సంఘం నాయకులు డీఎస్ఓ వెంకటేశులు, డీఎం రమేష్‌రెడ్డిని కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు బోయ శ్రీనివాసులు, అధ్యక్షులు గుడి బందయ్య, ప్రధాన కార్యదర్శి బోయ రాము తదితరులు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి కమీషన్ రాకపోవడంతో షాపులకు అద్దె, కరెంటు బిల్లు, సహాయకుడికి వేతనం, హమాలీ, గోధుమ పిండికి ఎన్‌ఈఎఫ్‌ఈ డబ్బులు చెల్లించడానికి ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. కమీషన్ బకాయిలు మొత్తం చెల్లించి ఇకపై ప్రతి నెలా కమీషన్ సక్రమంగా అందేలా చూడాలని, పేపర్ రోల్స్ అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పి.వీరన్నగౌడ్, రంగనాయకులు, కార్యదర్శులు చిన్న వెంకటేశులు, మని రవి, సభ్యులు ఇమ్రాన్, పవన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మైలార లింగేశ్వరస్వామి కలిశ స్థాపన

అగళి, జనవరి 29 ప్రభాతవార్త



హోమం నిర్వహిస్తున్న పురోహితులు

మండల కేంద్రమైన అగళి రజక వీధిలో మైలార లింగేశ్వర స్వామి కలిశ స్థాపన ఘనంగా జరిగింది. గత రెండు రోజులుగా హోమాది కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. రుద్రహోమం, జపాలు, దుర్గాహోమం, నవగ్రహ ఆరాధన, నకకుషోడ స్నానం, జలక్రీడ, ధాన్య పుష్పయాది వాసాలు, యోగీశ్వరారాధన, దిక్షహోమం, నవగ్రహ హోమం, మృత్యుంజయ హోమం, ఆయుష్ హోమం, నక్షత్ర హోమం, మహాన్యపన బలిహరణ, అభిషేకం, హోమాది కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. 101 కలిశాలను ఏర్పాటు చేసి పూజ నిర్వహించారు. మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో శాస్త్రోక్తంగా గంగపూజ నిర్వహించారు. నవగ్రహ స్వామల ప్రతిష్ఠాపన, కలిశ స్థాపన, గోవు కలిశ సారోత్సవం, అంకురార్పణ, ధ్వజారోహణం, పూజలు, రుద్రాభిషేకాలు వైభవంగా నిర్వహించారు. నూతన దేవాలయ నిర్మాణంతోపాటు మైలార లింగేశ్వరస్వామి కలిశ స్థాపన అంగరంగ వైభవంగా జరిగింది. స్థల పురోహితులు రఘురామ్‌శాస్త్రి, సుబ్రహ్మణ్యం శర్మ, వైభవ్ శాస్త్రుల ఆధ్వర్యంలో ఘనంగా కలిశ స్థాపన నిర్వహించారు. మైలార లింగేశ్వరస్వామి బుడకట్ల గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాద వినియోగం చేశారు.

## లడ్డు కల్తీ చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి..

**మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**

మడకశిర టౌన్ జనవరి 29 ప్రభాతవార్త.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

దైవం పేరుతో కుంభకోణం దుర్మార్గం అని కల్తీ నెయ్యి వాడి కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన లడ్డు కల్తీ దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని బాలాజీ నగర్ టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ: గత వైసిపి పాలనలో చివరకు ఏడుకొండల వెంకటేశ్వర స్వామి పేరు చెప్పుకొని కోట్లాది రూపాయలు కుంభకోణానికి పాల్పడ్డారని ఇది ముమ్మాటికీ దుర్మార్గమన్నారు. కోట్లాదిమంది భక్తుల మనోభావాలను గత వైసిపి పార్టీ జగన్ ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. 68 లక్షల కిలోల కల్తీ నెయ్యి చేయడం అసాధ్యమని బుకాయిస్తున్నారని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. 250 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడింది మీ ప్రభుత్వం కాదా అంటూ మండిపడ్డారు 20 కోట్ల కల్తీ లడ్డులు తయారుచేసి కోట్లాదిమంది భక్తులకు అందించి వారి విశ్వాసాన్ని వమ్ము చేసిన సంస్కృతి మీది అన్నారు. ఐదేళ్ల పాలనలో కల్తీ నెయ్యి దందాను కొనసాగించింది మీరు కాదా అన్నారు.

## చెన్నాపురం శ్రీకృష్ణస్వామి ఆలయ నిర్మాణానికి భారీగా విరాళాలు అందజేత

పెనుకొండ జనవరి 29 (ప్రభాతవార్త)



శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేస్తున్న దృశ్యం

సోమందేపల్లి మండలం చెన్నాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి పెనుకొండ మండలానికి చెందిన పలువురు యాదవ సంఘం నాయకులు, రాజకీయ ప్రముఖులు బుధవారం విరాళాలను అందజేశారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్, యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవయ్య రూ.20 వేలు, రాష్ట్ర యాదవ సంఘం కార్యదర్శి పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు యాదవ్ రూ.10 వేలు, పెనుకొండ మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి గోనిపేట వెంకటేశులు యాదవ్ రూ. 5,116/విరాళాలు అందజేశారు. పెనుకొండ నియోజకవర్గ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి యాదవ్ రూ.10 వేలు అందజేశారు. నియోజకవర్గం యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు జయరాం యాదవ్ రూ 5 వేలు, కొత్తపల్లి హనుమంతురూ.5వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి ఉదారంగా స్పందించి విరాళాలు అందజేసిన దాతలకు ఆలయ కమిటీ నిర్వాహక సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తి భావంతో ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ శ్రీ కృష్ణుని ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మోహన్, అంజినప్ప, మారుతి, కొత్తపల్లి హనుమంతు, శ్రీరాములు, బాలప్ప, గోపాల్, హనుమంతప్ప, నంజుండప్ప మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. శ్రీ కృష్ణస్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా విరాళాలు అందజేసిన యాదవ సంఘం నాయకులు. శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి చేయూతనందించిన పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మన సంస్కృతిని, దేవాలయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.

## ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

**రెవెన్యూ సేవల్లో వేగం పెంచాలి**

**బత్తలపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్**

బత్తలపల్లి , జనవరి 29 ప్రభాతవార్త



తహసిల్దార్ స్వర్ణలతతో రెవిన్యూ వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ శ్యాం ప్రసాద్

రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం దొరకాలంటే రెవెన్యూ సేవల్లో వేగం పెంచి, ప్రజలలో రెవిన్యూ శాఖ ప్రతిష్టను పెంచాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం బత్తలపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కార స్థితి, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యలకు సంబంధించిన అంశాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.



కంప్యూటర్లో పొందుపరిచే పత్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

తనిఖీ అనంతరం కార్యాలయ సిబ్బందితో రెవెన్యూ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారం, దరఖాస్తుల పెండింగ్ తగ్గింపు, ప్రజలకు అందే సేవలను మరింత వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. రెవెన్యూ సేవల్లో జాప్యం జరగకుండా, ప్రభుత్వ నిర్దేశించిన గడువుల్లోనే పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో బత్తలపల్లి తహశీల్దార్ డి. స్వర్ణలత ,తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఉద్యోగులపై కొరడా ఝులిపించిన.. కలెక్టర్... శ్యాం ప్రసాద్..

**ఐసీడీఎస్ ఉద్యోగులపై బదిలీ వేటు**

ధర్మవరం రూరల్ జనవరి 29 ప్రభాతవార్త



PROCEEDINGS OF THE COLLECTOR AND DISTRICT MAGISTRATE, SRI SATHYA SAI DISTRICT, PUTTAPARTHI

Present: Sri A. Shyam Prasad

ఐసిడిఎస్ ఉద్యోగులపై బదిలీ ఉత్తర్వులు ప్రకటించిన పిడి ప్రమీళ

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఉద్యోగులపై తనదైన శైలిలో కొరడా ఝుళిపించారు. ధర్మవరం సీడీపీఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్న లక్ష్మిని ఏసీడీపీఓ గా సోమందేపల్లి కి స్థానచలనం కల్పించారు. ధర్మవరం బ్లాక్ కో ఆర్డినేటర్ నరేంద్రరెడ్డి నల్లచెరువుకు బదిలీ చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ కుమార్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఐసీడీఎస్ శాఖ ధర్మవరం ప్రాజెక్ట్ అధికారుల వ్యవహారాలను ఆయన సీరియస్ గా పరిగణించారు. ధర్మవరం సీడీపీఓ లక్ష్మిని ఏసీడీపీఓగా రివర్షన్ ఇచ్చి, సోమందేపల్లి ప్రాజెక్ట్ కు బదిలీ చేశారు. ధర్మవరం ప్రాజెక్ట్ లో అనేక అరాచకాలకు పాల్పడుతూ మహిళా ఉద్యోగులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి నరేంద్ర రెడ్డి(బ్లాక్ కో ఆర్డినేటర్) ని నల్లచెరువు ప్రాజెక్ట్ కు బదిలీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ శ్యామ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ పీడీ ప్రమీల గురువారం ధృవీకరించారు. పైన పేర్కొన్న ఉద్యోగులపై కొంతకాలంగా పత్రికల్లో అనేకఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే. కర్నూలు ఆర్జేడీ పువ్వుల రోహిణి విచారణకు రానున్న నేపథ్యంలో.. సీడీపీఓ లక్ష్మి, బ్లాక్ కో ఆర్డినేటర్ నరేంద్ర రెడ్డి పై బదిలీ వేటు వేస్తూ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సంచలన నిర్ణయం తీసుకోవడం ఐసీడీఎస్ ఉద్యోగుల్లో హాట్ టాపిక్ గా మారింది. శ్రీ సత్యసాయి కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సంచలన నిర్ణయంపై సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

## అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి వైకాపా నాయకులకు లేదు

**మండల టిడిపి ముఖ్య నాయకులు**

అమరాపురం జనవరి 29 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

మడకశిర నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును విమర్శించే స్థాయి వైకాపా నాయకులకు లేదని అమరాపురం మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ టిడిపి కన్వీనర్ శివ రుద్రప్ప, నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, అమరాపురం జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ దాదు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ బేగార్లపల్లి గ్రామంలో త్రాగునీటి ఎద్దడి ఉందని కొందరు వైకాపా నాయకుల ప్రోత్బలంతోమహిళలు రోడ్డుపై ధర్నాకుదిగారని ఇది ఏమాత్రంసమంజసంకాదని వారు పేర్కొన్నారు. మడకశిర ఎమ్మెల్యేగా గెలిచిన తక్షణమే మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు దాదాపు రెండు కోట్ల రూపాయలు వెచ్చించి 216 బోర్లను నియోజకవర్గంలో 18 నెలల్లో త్రాగునీటి ఇతడే నివారణ కోసం వేయించారని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ హయంలో పట్టుమని పది బోర్లు కూడా వేయించలేదని వారు పేర్కొన్నారు. వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప తమహయంలోనే మడకశిర చెరువుకు హంద్రీనీవాద్వారా నీరుతెచ్చామని చేరుకోవడం హాస్య స్పందంగా ఉందన్నారు. వైకాపా నాయకులు పార్టీ ఉనికి కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ప్రజలు దీన్ని గమనిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఓ మీడియా ద్వారా అసత్య ప్రచారాలను ప్రచురిస్తున్నట్లు వారు ఆరోపించారు. నియోజకవర్గంలో అన్నివిధాల అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తూ అభివృద్ధి తమ ముందున్న ఏకైక లక్ష్యమని కృషిచేస్తున్న కృష్ణార్జునుల దాటికి వైకాపా కొట్టుకొని పోవడం ఖాయం తమ సొంత నిధులతో డిఎస్సీ అభ్యర్థులకు ఉచితకోచింగ్, పదవతరగతి విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, అనేకమందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఘనత తమ నాయకులదేని, వైకాపాహయాంలో ఎంతమందికి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు తెలియజేయాలని ప్రశ్నించారు. ఇకనైనా వాస్తవాలను గ్రహించాలని, అవాస్తవాలను మాట్లాడడం మానుకోవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనుంజయ, టిఎన్టియుసి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మహాలింగప్ప, ఈరమాలప్ప, మాజీ సర్పంచ్ సెకునప్ప, మల్లేశప్ప,, భరత్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నెయ్యికల్తీపై సిట్ స్పష్టమైన నివేదిక ఇచ్చినా ఇంకా బుకాయిస్తారా

**వైసీపీ నాయకులపై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం**

**చౌడేశ్వరిదేవి ఆలయ పుష్కర కుంభాబిషేకంలో పరిటాలశ్రీరామ్**

ధర్మవరంటౌన్, జనవరి 29 ప్రభాతవార్త



విజయచౌడేశ్వరి ఆలయ పుష్కర కుంబాబిషేకం చేస్తున్న పరిటాలశ్రీరామ్

కోట్లాదిమంది ఆరాధ్యదైవమైన తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డూకల్తీ జరిగిందని సిట్ నివేదిక ఇచ్చినా వైసీపీ నాయకులు ఇంకా బుకాయిస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని శివానగర్ లోని విజయచౌడేశ్వరి ఆలయ పుష్కర కుంభాబిషేక, మహాసంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నిర్వాహకులు, అర్చకులు పరిటాలశ్రీరామ్‌కు ఘనస్వాగతంపలికారు. అనంతరం చౌడేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి సంప్రోక్షణలో, పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూన.. తొగటవీర క్షత్రియులు, చేనేతల ఆరాధ్య దైవమైన చౌడమ్మదేవి ఆశీస్సులు ధర్మవరం ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో హిందువుల మనోభావాలు దెబ్బతినేలా అనేక చర్యలకు పాల్పడ్డారన్నారు. అందులో తిరుమల లడ్డు కల్తీ అన్నది ప్రధానమైందన్నారు. లడ్డూకల్తీ జరిగిందని ఆరోజుముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చెబితే వైసీపీనాయకులు విమర్శలు చేశారన్నారు. ఇప్పుడు సిట్ అధికారులు అత్యంత పకడ్బందీగా విచారణ చేపట్టి దాదాపు 60లక్షల లీటర్ల లడ్డూకల్తీ జరిగిందని సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చారన్నారు. ఈ నివేధిక వచ్చిన తరువాత క్షమాపణ చెప్పాల్సిన వైసీపీ. నాయకులు ఇంకా బుకాయిస్తున్నారని పరిటాలశ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమాత్రం పలుకుబడి లేని ఓ సామాన్య వ్యక్తి డెయిరీలను బెదిరించి కమిషన్ వసూలు చేసి నకిలినెయ్యి సరఫరా చేసినా దాన్ని ప్రసాదం వరకూ ఎలా పంపగలడన్నారు. అసలు ఆవులే లేని చోట నెయ్యి ఎలా వస్తుందని నిలదీశారు. వైసీపీ చేసిన పాపానికి తగిన శిక్ష తప్పదని పరిటాలశ్రీరామ్ అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీనాయకులు కమతం కాటమయ్య, పరిశేసుదాకర్, సంధారాఘవ, జింకా పురుషోత్తం, రాంపురం శీన, గంగారవు రవి, ధనుంజయ నాయుడు, పల్లపు శివశంకర్, వంటరమేశ్, మహాలక్ష్మి, మాబుసాబ్, చిలకల ఫక్రుద్దీన్, వెంకటనారాయణ, హేమ రాజు, కమ్మే శివకుమార్, ఆటో వలి, మేకల లోకేష్, చిన్నూరులోకేశ్ పాల్గొన్నారు.

## మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

**- జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్**

**- బూదగవి, వెలిగొండలో పొద్దుతిరుగుడు పంట పరిశీలన**

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త



పొద్దుతిరుగుడు పంటను పరిశీలిస్తున్న జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్, చిత్రంలో రైతు, అడ్వకేట్ శీనప్ప

రైతులు సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా పంటలు సాగుచేసి లాభపడాలని జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ సూచించారు. గురువారం ఆయన మండల పరిధిలోని వెలిగొండ, బూదగవి గ్రామాల్లో ఉరవకొండ పట్టణానికి చెందిన రైతు, అడ్వకేట్ శీనప్ప సాగు చేస్తున్న పొద్దుతిరుగుడు పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ శీనప్ప వృత్తిరీత్యా లాయర్ అయినప్పటికీ వ్యవసాయం మీద మక్కువతో ఆధునిక పద్ధతుల్లో పొద్దుతిరుగుడు పంటను సాగు చేస్తూ ఎందరికో స్ఫూర్తినిస్తున్నారన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో స్వల్ప కాలంలోనే చేతికొచ్చే పొద్దుతిరుగుడు లాంటి పంటలు సాగు చేయడంవల్ల పెట్టుబడి నష్టాల నుంచి బయటపడి లాభ పడవచ్చన్నారు. గింజ గట్టిపడే దశలో చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన ఈ సందర్భంగా రైతుకు వివరించారు. ఈ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## శ్రవణానందం సాయి గానామృతం

పుట్టపర్తి రూరల్ జనవరి 29 ప్రభాతవార్త:



గీతాలను ఆలపిస్తున్న సాయి విద్యార్థులు

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో బాలికలు ఆలపించిన గీతాలు శ్రవణానందంగా ఉన్నాయి. శ్రీ సత్య సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్ బాలికల కళాశాలకు చెందిన లెక్కలు కృతజ్ఞతా కార్యక్రమం ప్రశాంతి నిలయంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం బాలికలు వేదమంత్రాలను పఠించారు. అనంతరం అద్భుతమైన సర్వస్వ సమర్పణ అను సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయికి వారికి సంస్థకు ఉన్న అవినా భావ సంబంధాలను వ్యక్తపరుస్తూ గీతాలను ఆలపించారు. గీతాలలో మధురమోహన ఘనశ్యామ అను గీతం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ,సత్యసాయి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి

**- వాహనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి**

**- గుంతకల్లు డిఎస్పి శ్రీనివాస్ చేతులు మీదుగా 40 మంది ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ వితరణ**

బెలుగుప్ప, జనవరి 29 ప్రభాతవార్త



ఆటో డ్రైవర్లకు యూనిఫాం అందజేస్తున్న డిఎస్పీ శ్రీనివాసులు

రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి లక్ష్యంగా జిల్లా ఎస్పీ జగదీష్ రోడ్డుభద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్ ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత ప్రాముఖ్యమును క్షుణ్ణంగా వివరించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరగడానికి ప్రధాన కారణాలు అతివేగం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించక అలాగే సీట్ బెల్టులు వాడకంలో నిర్లక్ష్యం మద్యం సేవించి వాహనాలు నడపడం రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లలో మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేస్తూ ప్రమాదకరమన్నారు వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రమాదాల నివారణకు ఏకైక మార్గమని తెలిపారు. ముఖ్యంగా యువత విద్యార్థులు నియమాలను పాటించి అప్పుడే భవిష్యత్తులో ప్రమాదాలు తగ్గుతాయని సూచించారు. అలాగే ఆటో డ్రైవర్లు అనుమతిని మించి స్థానికులను ఎక్కించుకోరాదన్నారు. ముందు భాగంలో కూడా ప్రయాణికులను కూర్చోబెట్టకూడదని హెచ్చరించారు. చిన్న పార్టీ నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని తెలిపారు. రోడ్డు భద్రతపై వాహనదారులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఇందులో బాగుందా ఆటో డ్రైవర్లు ఆటోలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ యూనిఫాంలు తప్పనిసరిగా ఉండాలన్నారు. లేనిపక్షంలో అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల టిడిపి నాయకులు టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పెద్దదిప్పయ్య 40 మంది ఆటో డ్రైవర్లకు కాకి యూనిఫామ్‌లను వితరణగా అందజేశారు మునుముందు ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్ తనిఖీ నిర్వహించారు. అనంతరం రికార్డులను పరిశీలించి పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఎస్ఐ శివకు సూచించారు. కేసులు ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ టిడిపి నాయకులు టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పెద్దతిప్పయ్య పోలీస్ సిబ్బంది మల్లికార్జున నాగరాజు జయసుధ నగేష్ మనోహర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాధార పంటల సాగుపై శిక్షణ

గుత్తి, జనవరి 29 ప్రభాతవార్త




అధికారులు మాట్లాడుతున్న దృశ్యం

రైతులు సమీకృత వ్యవసాయ సాగు ద్వారా అధిక దిగుబడి పొందవచ్చని అధికారులు సూచించారు. స్థానిక సిఎల్ఆర్‌సి భవనంలో వ్యవసాయ శాఖ ఏడిఏ వెంకటరాముడు అధ్యక్షతన గురువారం డివిజన్ స్థాయిలో వర్షాధార పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త శశికళ రైతులకు వానపాముల ఎరువు తయారీ, తేనెటీగల పెంపకం, పశువుల మేత మగ్గపట్టి ఎరువు తయారు చేసే విధానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ, హార్టికల్చర్ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## శ్రీగౌతమేశ్వరాలయంలో అన్నదానం

గుత్తి, జనవరి 29 ప్రభాతవార్త



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి ఆర్ఎస్‌లోని పురాతన శ్రీగౌతమేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం శివమాల దారులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని స్వయంభు శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గొరవయ్యలు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సకాలంలో వర్షాలకు గురించి ప్రజలు పాడి పంటలతో సమృద్ధిగా వుండాలని ఈ సందర్భంగా వారు దీవించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పోతిరెడ్డి, గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు, కాశీవిశ్వేశ్వర, గౌతమేశ్వర ఆలయ కమిటీ సభ్యులు, రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

## కసిరెడ్డిపల్లిలో స్వచ్ఛభారత్ నిర్వహించిన విద్యార్థులు

**-ఏఎన్‌కె డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో...6వ రోజు ఎన్ఎస్ఎస్ క్యాంపు**

గోరంట్ల, జనవరి 29 ప్రభాతవార్త



ఎన్ఎస్ఎస్ క్యాంపులో విద్యార్థులు

పట్టణంలోని ఏఎన్‌కె డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ రామాంజినేయులు ఆధ్వర్యంలో దత్తత గ్రామం కసిరెడ్డిపల్లిలో గురువారం నిర్వహించిన స్వచ్ఛభారత్‌లో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా కసిరెడ్డిపల్లిలోని పాఠశాలను శుభ్రం చేసి అనంతరం విద్యార్థులు వీధులను శుభ్రం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు తెలియచేశారు. అలాగే గ్రామంలోని రెండు దేవాలయాల ఆవరణలను కూడా శుభ్రం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుధాకర్, నరేష్, రఘునాథ్‌రెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొని పచ్చదనం పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పల్లె పరిశుభ్రతలో... జూనియర్ కాలేజీ విద్యార్థులు

**-ఎస్ఏపిఎస్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఆరవ రోజు ఎన్ఎస్ఎస్ క్యాంపు**

గోరంట్ల, జనవరి 29 ప్రభాతవార్త



గ్రామ పరిశుభ్రతలో విద్యార్థులు

ఎన్ ఏ వి ఎన్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎ న్ ఎ న్ ఎ న్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా జీనవాండ్లపల్లి గ్రామంలో గురువారం స్వచ్ఛభారత్ ప్రోగ్రాం నిర్వహిస్తూ పరిసరాలను శుభ్రపరుస్తూ వీధులు శుభ్రం చేసి కంపచెట్లు కొట్టివేసి పూలమొక్కలకు కాలువలు చేశారు. మారెమ్మ దేవాలయం చుట్టూ వున్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. వీధుల్లో తిరుగుతూ పారిశుధ్యం, పరిశుభ్రత గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్ నరసింహప్ప, రాజేందర్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల "లడ్డు" లో కల్తీనెయ్యి పాపం వైసీపీదే...!

**కల్తీనెయ్యి ద్వారా రూ.215కోట్లు వైసీపీ నేతల జేబుల్లోకి వెళ్లాయి...!**

ధర్మవరం,జనవరి 29,ప్రభాతవార్త



నిరసన తెలుపుతున్న టీడీపీనాయకులు

వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు కల్తీ మద్యం తాపించి ఎంతో మంది అమాయకుల మరణాలకు కారణమైన వైసీపీనేతలు, తమ అక్రమార్జన కోసం భగవంతుని సన్నిధిలో సైతం పాపం చేశారని టీడీపీ పట్టణ అధ్యక్షులు పరిశేసుధాకర్, నాయకులు రాళ్లషరీఫ్ అన్నారు. ఈ మేరకు వైసీపీ నేతలు చేసిన కల్తీ నెయ్యి పాపం దుర్మార్గపు చర్యగా భావిస్తూ స్థానిక లక్ష్మీచెన్నకేశవ స్వామిఆలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... తిరుపతి తిరుమల వెంకటేశ్వరస్వామి సన్నిధిలో భక్తులు అత్యంత పవిత్రంగా భావించే లడ్డు ప్రసాదంలో సైతం కల్తీనెయ్యి కలిపి కోట్లాది మంది స్వామి వారి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని వారు తీవ్రస్థాయిలో మండి పడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా రాష్ట్రాన్ని లూటి చేసి తమ జేబులు నింపుకున్నారని, అందులోభాగంగానే కల్తీనెయ్యి ద్వారా వైసీపీనేతలు జేబుల్లోకి దాదాపు రూ.215 కోట్లు దారి మళ్లించారని తక్షణమే కల్తీనెయ్యి పాపానికి కారకులైన వైసీపీనేతలను అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చట్టా లక్ష్మీనారాయణ, కేశగాళ్లశీన గవ్వల నారాయణస్వామి, గంగారపురవి, ముతుకూరు బీబీ, కత్తులబాబ్లీ, గోసల శ్రీరాములు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ పోటీలకు డిగ్రీ విద్యార్థి డి.లాలుస్వామి

### - విద్యార్థిను అభినందించిన ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ, పీడీ బి.ప్రశాంత్‌కుమార్

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త


విద్యార్థి డి.లాలుస్వామి


డి.లాలుస్వామిను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ, పీడీ బి.ప్రశాంత్‌కుమార్ తదితరులు

ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీబీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న డి.లాలుస్వామి ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ, ఫిజికల్ డైరెక్టర్ బి.ప్రశాంత్‌కుమార్ గురువారం తెలిపారు. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో డి.లాలుస్వామి ఎస్.కె.యూనివర్సిటీ తరపున ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు. ఫిబ్రవరి 2 నుండి 6వ తేదీ వరకు మహారాష్ట్రలోని అమరావతిలోగల సంత్ గాడ్గేబాబా అమరావతి విశ్వ విద్యాలయంలో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొంటాడన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు క్రీడల్లో జాతీయస్థాయికి ఎదగడం కళాశాలకే గర్వకారణమని వారు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థి డి.లాలుస్వామిను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కె.ఎం.రాజేష్, పొలిటికల్ సైన్సు అధ్యాపకులు సిరాజ్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేలో ఉద్యోగం సాధించిన వెల్ఫేర్ అసిస్టెంట్ నోమేశ్వరరెడ్డికు సన్మానం

### - లత్తవరం గ్రామ సచివాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం


సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ నోమేశ్వర్‌రెడ్డిను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప, తోటి ఉద్యోగులు

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త

రైల్వేలో ఉద్యోగం సాధించిన లత్తవరం గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ యు.నోమేశ్వర్‌రెడ్డిను గ్రామ మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప, తోటి సిబ్బంది ఘనంగా సన్మానిం చారు. గురువారం స్థానిక గ్రామ సచివాలయంలో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో యు.నోమేశ్వర్‌రెడ్డికు షాలువాకప్పి పూలమాలతో సన్మానించి జ్ఞాపికను అందించారు. యు.నోమేశ్వర్‌రెడ్డి హుబ్లి డివిజన్‌లో ఆర్‌ఆర్‌బీ జేఈగా ఉద్యోగం సాధించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, టీడీపీ నాయకులు వంకలపాటి మోహన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలిన ఇల్లు

అగళి, జనవరి 29 ప్రభాతవార్త


ఇల్లు కాలిన దృశ్యం

మండల పరిధిలోని కరిదాసనపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రవికుమార్ ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోయింది. ఇంట్లో ఉన్న వస్తువులు సామాగ్రి కాలి బూడిదయ్యాయి. ఇంటి వరండాలో రవికుమార్ తల్లి భోజనం తయారు చేయడానికి పొయ్యిని వెలిగించగా ఆ పొయ్యి అగ్గిరవ్వలు ఎండిన కొబ్బరి ఆకులకు తగిలి అకస్మాత్తుగా ఇల్లు క ఆలిపోయిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. సదరు పేద వానికి కాలిపోయిన ఇంటిని పున:నిర్మించుకొనుటకు కొత్త ప్రభుత్వ ఇల్లును మంజూరు చేయాలని బాధితుడు కోరారు.

## జూద స్థావరంపై దాడి

### లక్ష రూపాయల నగదు,4 ద్విచక్ర వాహనాల స్వాధీనం


జూదరుల దృశ్యం


అమరాపురం జనవరి 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని అగ్రహారం గ్రామ శివారులలో వాల్మీకి క్రిష్ణమూర్తి బీడు పొలము వద్ద డబ్బులు పణంగా పెట్టి మంగపత్త అను జూదము అడుచున్నారని రాబడిన కచితమైన సమాచారము మేరకు జిల్లా ఎస్పీ, డి.ఎస్.పి నరసింహప్ప, మడకశిర రూరల్ సీఐ రాజకుమార్ పర్యవేక్షణలో గురువారం ఉదయము అమరాపురము ఎస్సై ఎస్ .వలి బాష గ వారి సిబ్బంది ఏఎస్ఐ రామాంజినేయులు, కానిస్టేబుల్ లు శ్రీనాథ్, శ్రీరంగప్ప, .గంగాధర్ లతో జూదము ఆడుతున్న స్థావరము పై దాడి చేసి ఆంధ్ర మరియు కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 6 మంది జూదము ఆడు వ్యక్తులు వారివద్ద నుండి 1,01,820రూపాయిల డబ్బులు, 4 ద్విచక్ర వాహనాలను స్వాదీనములోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎక్కడైనా గాని ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే తమకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్సై పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహించేవారు ఎంతటి వ్యక్తి అయినా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.

## వాల్మీకి ఉద్యోగులచే.. లైన్ ఇన్స్పెక్టర్ సూరికి సన్మానం

### లైన్ ఇన్స్పెక్టర్ సూరిని సన్మానించిన సొంత సామాజిక వర్గం

గోరంట్ల జనవరి 29 ప్రభాతవార్త


అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న దృశ్యం.

ఉత్తమ లైన్ ఇన్స్పెక్టర్ సూరిని సన్మానించిన వాల్మీకి ఎంప్లాయ్ ఫెడరేషన్ నాయకులు ఘనంగా సన్మానించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ లైన్ ఇన్స్పెక్టర్ గా అవార్డ్ అందుకున్న గోరంట్ల సూరిని గోరంట్ల మండల వాల్మీకి ఎంప్లాయ్ ఫెడరేషన్ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఈశ్వర ప్రసాద్, కృష్ణప్ప ,నరసింహులు రామకృష్ణ,శంకర,వెంకటేష్ ,పవన్,అంజినప్ప ,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై అసత్య ప్రచారాలు మానుకోండి..

### వైసిపి పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప.

మడకశిర టౌన్ జనవరి 29 ప్రభాతవార్త


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సమన్వయకర్త ఈరలక్కప్ప.

వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పై అసత్య ప్రచారాలు ఎమ్మెల్యే రాజు మానుకోవాలని సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు. పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో గురువారం వైసిపి పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ :గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధి, ప్రజలకు సంక్షేమం అందించిన ఘనత వైసీపీ పార్టీ అధినేత జగన్ కే దక్కుతుందన్నారు.గతంలో అభివృద్ధి పథంలో నడిపించినది ఎవరనేది నియోజకవర్గ ప్రజలకు తెలుసని అన్నారు. హంద్రీనీవా నీటిని మొట్టమొదట మడకశిర ప్రాంతానికి తెచ్చిన ఘనత స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అని నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. మడకశిర ప్రాంతా అభివృద్ధి అన్నది కేవలం వైఎస్ఆర్సిపి తోనే సాధ్యమైందని గంటాపాతంగా చెబుతున్నానన్నారు.నీవు చెప్పిన నిరాదారమైన అంశాలకు బహిరంగ చర్చకు మేము సిద్ధంగా ఉన్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ప్రతి పంచాయతీకి నిధులను లక్షల రూపాయలను ఖర్చుపెట్టి గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ లు మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి కు దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయం ద్వారా పంచాయతీ పరిధిలో నీటి సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని సచివాలయం పరిధిలోనే ప్రజలకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరిష్కారం చూపారన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకుడు రంగేగౌడ్. రాష్ట్రస్థాయి ఎస్సీ సెల్ నాయకుడు తిప్పే స్వామి.జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి.జిల్లా యువజన యూత్ వింగ్ కార్యదర్శి తిమ్మరెడ్డి. నాయకులు లక్ష్మీనారాయణ. గౌడనహల్లి నరసింహ. ధను. ఆర్. అనంతపురం హనుమంత రాయప్ప. తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ గ్రేస్ సహాయనిధి ద్వారా చేయూత

గుమ్మఘట్ట జనవరి 29 ప్రభాతవార్త


సేవకులు జయపాల్‌కు వైద్య నిమిత్తము నగదు అందజేస్తున్న పాస్టర్లు ,జీసస్ గ్రేస్ సహాయ పరిచర్య బృందం

జీసస్ సహాయనిది పరిచర్య ద్వారా ప్రతినెల అవసరతలు ఉన్న పాస్టర్లకు జీసస్ గ్రేస్ సహాయనిధి పరిచర్య సహాయ సహకారాలు అందజేస్తున్నారు దేవుని కృపలో గుమ్మఘట్ట మండలం గోనబావి షాలేము ప్రేయర్ హాల్ నందు పిలిప్పి సువార్తమ్మ స్వగృహం వద్ద రాయదుర్గం పరిసర ప్రాంతాలు ప్రభువు సేవ చేస్తున్నటువంటి సేవకులు , దాతృత్వం కలిగిన వారు జీసస్ సహాయనిధి పరిచర్య ద్వారా ప్రతి ఒక్కరూ సొంతముగా కొంత సొమ్ము వారిలోని ప్రతి నెల సొమ్ము అనారోగ్యం, ఇబ్బందుల్లో ఆర్థిక సమస్యలతో ఉన్నటువంటి వారికి ఈ సహాయనిధి అందజేస్తున్నామని ఇంకను అవసరం ఉన్న వివిధ ప్రాంతాలలో అవసరతలు ఉన్నవారికి దేవుని దయలో మా వంతుగా మేము సహకారం అందించే దిశలో సాగుతామని జీసస్ సహాయనిధి పరిచర్యలో ఉన్నటువంటి గ్రూప్ సభ్యులు పేర్కొన్నారు ఆసుపత్రి ఖర్చులు గాను జీసస్ గ్రేస్ సహాయ నిధి ద్వారా గురువారం 3000 రూపాయలను అందజేయడం జరిగింది ఇటువంటి పరిచర్య ద్వారా అనేకులకు మేలు జరుగుతుందని మేలు చేయుటయందు విసుకక యుందము గలతీ 6: 9 ప్రకారం పరిశుద్ధ లేఖనము సెలవిస్తున్నది ఈ పరిచర్య ద్వారా మునుమందుకు అనేక కార్యక్రమాలు చేస్తామని సహాయనిధి పరిచర్య సభ్యులు తెలిపారు ప్రపంచ శాంతి కొరకు దేవుడు అందరిని ఆశీర్వదించులాగున ప్రత్యేక ప్రార్థనలు చేయడమైనది సహాయం పొందుకున్న పాస్టర్ జె పాల్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జీసస్ గ్రేస్ సహాయనిది బృందం యాకోబు జాన్ పాల్,జయ పాల్ రాజు ,ఇస్సాకు, సమూయేలు, జాన్సన్, డేవిడ్ పాల్,జోసఫ్, ముక్కన్న మరియు సువార్తమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం

### తొలి ప్రాధాన్యత ఓటుతో ఆదరించండి

### బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో చలసాని అజయ్ కుమార్ పిలుపు

కళ్యాణదుర్గం, జనవరి 29 ప్రభాతవార్త


కళ్యాణదుర్గం బార్ అసోసియేషన్ సమావేశంలో ప్రసంగిస్తున్న అజయ్ కుమార్



విలేకరులతో మాట్లాడుతున్న న్యాయవాదుల బృందం

న్యాయవాదుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే తన ప్రధాన ధ్యేయమని బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల అభ్యర్థి, ఇండియన్ అడ్వకేట్స్ లీగ్ (ఐఏఎల్) జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షుడు చలసాని అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఫిబ్రవరి 13న రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి కౌన్సిల్ సభ్యుడిగా గెలిపించాలని ఆయన న్యాయవాదులను కోరారు. ఈ సందర్భంగా గురువారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం బార్ అసోసియేషన్ పరిధిలో న్యాయవాదులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40 వేల మంది న్యాయవాదులు ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించు కోనున్నారని, మొత్తం 27 మంది సభ్యులను ఎన్నుకుంటారని తెలిపారు. ఇందులో ఏడుగురు మహిళా సభ్యులు ఉండనున్నారని పేర్కొన్నారు. మొత్తం 143 మంది అభ్యర్థులు పోటీలో ఉన్న ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా సాగుతున్నాయని అన్నారు. న్యాయవాదుల సంక్షేమం, హక్కుల రక్షణ కోసం నిజాయితీగా, నిరంతరం పోరాడే అభ్యర్థులకే తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు ఆందోళనకరమని, వారి భద్రత, రక్షణ కోసం ప్రత్యేక చట్టం అవసరం అని డిమాండ్ చేశారు. లైబ్రరీ సదుపాయాల కొరత, కార్యాలయ గదుల సమస్య, న్యాయమూర్తుల కొరత, పెండింగ్ కేసుల భారంతో న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్, హౌసింగ్ స్కీమ్, కుటుంబ సభ్యుల పరిరక్షణ వంటి అంశాలపై గతంలో కార్యాచరణతో నిరూపించామని, భవిష్యత్తులో కూడా న్యాయవాదుల వెన్నంటే ఉంటామని అజయ్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఐఏఎల్ మాజీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ. రవీంద్రనాథ్, ఐఏఎల్ జిల్లా అధ్యక్షుడు రసూల్, జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు కరణం తిప్పేస్వామి, కార్యవర్గ సభ్యుడు ఎం.డి. సంజీవప్ప, సభ్యులు మల్లికార్జున, రమేష్, న్యాయవాదులు హరి చక్రవర్తి, ఎర్రిస్వామి, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

## కురుబ కళ్యాణ మండపం పునఃనిర్మాణానికి భూమిపూజ

### - రూ.50 లక్షల రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వం


కురుబ కళ్యాణ మండపం పునఃనిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త

పట్టణంలోని సీవీవీ నగర్‌లో కురుబ కళ్యాణ మండపం పునః నిర్మాణ పనులకు బుధవారం భూమిపూజ జరిగింది. భక్త కనకదాసు కురుబ సంఘం కమ్యూనిటీ హాల్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కురుబ సంఘం నాయకులతోపాటు మాజీ ఎంపీపీ కె.జె.కుళ్లాయప్ప, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద, యేళ్ల తిమ్మప్ప ఎం.వర ప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కురుబ సంఘం నాయకులు మాట్లాడుతూ నిర్మాణం ఆగిపోయిన కురుబ కళ్యాణ మండపం పునః నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్త కనకదాసు కురుబ సంఘం కమ్యూనిటీ హాల్ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షులు కె.ఆకుకూర నాగరాజు, ఉపాధ్యక్షులు కిలారి శ్రీనివాసులు, కార్యదర్శి ఎబ్బిలి వీరన్న, సంయుక్త కార్యదర్శి నగరడోన్ గోపాల, కోశాధికారి కె.రమేష్, కార్యవర్గ సభ్యులు చాబాల ఈశ్వరయ్య, మరిచేడు గూళెప్ప, డాణి శరత్‌చంద్ర, ఉద్దుల ఈశ్వరయ్య, మరిచేడు బసవరాజు, కె.భీమన్న, కె.లాలెప్ప, కె.క్రిష్టప్ప, సి.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

### - హెచ్‌డీఎస్ సమావేశంలో ఎంపీపీ యం.నరసింహులు

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త


అసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్, ఇంచార్జ్ ఎంపీడీవో పి.సతీష్‌బాబు

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు, ఎంపీపీ యం.నరసింహులు సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో గురువారం హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశం ఆసుపత్రి వైద్యాధికారులు డాక్టర్ పావని, డాక్టర్ వెంకటేష్‌నాయక్ ఆధ్వర్యంలో జరుగగా ఎంపీపీ అధ్యక్షత వహించగా ఇంచార్జ్ ఎంపీడీవో పి.సతీష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ యం.నరసింహులు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న సౌకర్యాలను వినియోగించుకొంటూ రోగులపట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ సక్రమంగా వైద్యపరీక్షలు చేసి మందులను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి.శివమ్మ, సీహెచ్‌వో నాగరంగయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత సిబ్బంది పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన

అగళి, జనవరి 29 ప్రభాతవార్త


వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన చేసిన దృశ్యం

పురాతన రత్నగిరి గ్రామంలో వాల్మీకి సోదరులు వాల్మీకి విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్టాపన చేశారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి వాల్మీకి అ:తరాష్ట్ర కోఆర్డినేటర్ మంజునాథ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాల్మీకి ఎన్నో కష్టాలనోర్చి, వాల్మీకి రామాయణాన్ని రాశారని, రామాయణం ప్రజలను జాగృతి చేయడానికి ఉపయోగపడుతుందని దీనిని ఆదర్శంగా తీసుకుని మనుషులు నడవాల్సిన అవసరం ఉందన్నారు.

## గ్రూప్2లో కళ్యాణదుర్గం సచివాలయ ఉద్యోగిని ప్రతిభ

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 29, ప్రభాతవార్త


గ్రూప్ 2 విజేత పుష్ప

కళ్యాణదుర్గం మున్సిపాలిటీకి చెందిన పుష్ప గ్రూప్2 ఫలితాల్లో విజయం సాధించారు. ఒంటిమిద్ది సచివాలయంలో వార్డ్ అడ్మిన్ సెక్రటరీగా పనిచేస్తున్న ఆమె, విధుల్లో ఉంటూనే పట్టుదలతో చదివి ఈ ఘనత సాధించారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో ఆమె ఉన్నత స్థాయి ఉద్యోగానికి ఎంపికయ్యారు. సచివాలయం నుంచి గ్రూప్2 ఆఫీసర్గా ఎదిగిన పుష్పను తోటి సిబ్బంది, స్థానికులు ఘనంగా అభినందించారు.

## ఐసిడిఎస్ సిడిపిఓగా ..జయంతి నియామకం..

ధర్మవరం రూరల్ జనవరి 29 ప్రభాతవార్త


ఐసిడిఎస్ సిడిపిఓ జయంతి

ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కు సంబంధించి నూతన సిడిపిఓగా జయంతిని నియమిస్తూ శ్రీ సత్య సాయి జిల్లా ఐసిడిఎస్ టిడిపి ప్రమీల వద్ద నుంచి గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈమె పుట్టపర్తి ప్రాజెక్టులో పని చేస్తున్నారు. ఐసిడిఎస్ ధర్మవరం సిడిపిఓ గా శుక్రవారం జయంతి బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా ఇక్కడ పనిచేస్తూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వై. లక్ష్మీదేవిని సోమందేపల్లి ప్రాజెక్టుకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి విధితమే. అంతేగాక లక్ష్మీని..ఏ సి డి పి ఓ గా రివర్షణ్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు సైతం జారీ చేశారు

## చిరుత సంచారం భయాందోళనలో ప్రజలు

అగళి, జనవరి29 ప్రభాతవార్త

మండల పరిధిలోని నర్సాంబుది పోలిమేరతోపాటు వద్దమ్మ గుడి సమీపంలో చిరుత సంచారం చేయడంతో ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. ముఖ్యంగా రైతులు పొలాల వద్దకు పూలు విడిపించడానికి పొలం పనుల కోసం తెల్లవారుజామునుండే వెళుతుంటారు. రైతులు గుంపులు గుంపులుగా కాకుండా ఒక్కొక్కరే పొలం పనుల కోసం పొలాల వద్దకు వెళుతుంటారు. చిరుత సంచారాన్ని చూసి రైతులు భయంతో ఇళ్ల వద్దకు పరిగెత్తారు. కావున సంబంధిత అధికారులు ఫారెస్ట్ ఉద్యోగులు చొరవ తీసుకొని చిరుతను బంధించి జూకు తరలించాలని రైతుల కోరుతున్నారు.

## గ్రూప్2 పాసైన బోయిలపల్లి రాఘవేంద్ర ఓ రైతు బిడ్డ పట్టుదల..

### విమర్శల బాణాలను దాటి గ్రూప్2 గెలిచిన రాఘవేంద్ర సక్సెస్ స్టోరీ!

కళ్యాణదుర్గం జనవరి 29 ప్రభాతవార్త


గ్రూప్ 2 సాధించిన రాఘవేంద్ర

కళ్యాణదుర్గం మట్టిలో పుట్టిన ఒక సామాన్య రైతు బిడ్డ, ఆకాశమంత లక్ష్యాన్ని ముద్దాడాడు. నిరాశ ఎదురైన చోటే పట్టుదలను ఆయుధంగా మలుచుకుని, "మనవల్ల కాదు" అన్న నోళ్లనే మెచ్చుకునేలా చేశాడు బోయలపల్లి గ్రామానికి చెందిన వై. రాఘవేంద్ర.

**కష్టాలే పాఠాలుగా..**తండ్రి గోపాల్ చౌదరి వ్యవసాయమే జీవనాధారంగా కుటుంబాన్ని పోషిస్తున్నారు. చిన్నప్పటి నుంచే పొలంలో తండ్రి పడే కష్టాన్ని, చెమట చుక్కల విలువను చూసి పెరిగిన రాఘవేంద్రకు ఒకటే ఆశయం.. ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించి తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూడాలని.

**వదులుకున్న సుఖం.. ఎంచుకున్న పోరాటం.** రాఘవేంద్ర ప్రయాణం పూల బాట కాదు. గత ఆరేళ్లుగా నిరంతర తపస్సు చేశాడు. మధ్యలో సచివాలయం వార్డ్ అడ్మిన్ ఉద్యోగం వచ్చినా, తన లక్ష్యం అంతకంటే పెద్దదని భావించి ఆ చిన్న సుఖాన్ని త్యాగం చేశాడు.

**ఈ ప్రయాణంలో సవాళ్లు ఎన్నో:సామాజిక ఒత్తిడి:** "వీళ్లకు ఉద్యోగాలు రావు.. ఎందుకు ఈ వృధా ప్రయాస?" అని నిరుత్సాహపరిచిన వారు ఎందరో.

**నోటిఫికేషన్ల ఆలస్యం:** పరీక్షల నోటిఫికేషన్లు ఆలస్యమైనా, ఫలితాల కోసం ఏళ్ల తరబడి వేచి చూడాల్సి వచ్చినా ఒక్క క్షణం కూడా వెనకడుగు వేయలేదు.

**కుటుంబ మద్దతు:** ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, తల్లిదండ్రులు రాఘవేంద్రకు కొండంత అండగా నిలిచారు.

నేడు గ్రూప్2. రేపు గ్రూప్1 కష్టాన్ని నమ్ముకున్న రాఘవేంద్రకు కాలం సమాధానం చెప్పింది. తాజాగా వెలువడిన గ్రూప్2 ఫలితాల్లో ఘనవిజయం సాధించి, తనపై నమ్మకం ఉంచిన బోయలపల్లి గ్రామానికి కీర్తి తెచ్చాడు. "ఓటమిని అంగీకరించకుండా, లక్ష్యం వైపు పయనిస్తే విజయం తలుపు తడుతుంది" అని రాఘవేంద్ర నిరూపించాడు. అయితే ఈ విజయం ముగింపు కాదు, కేవలం ఆరంభం మాత్రమే అంటున్నాడు ఈ యువ కిశోరం. తన తదుపరి లక్ష్యం గ్రూప్-1, గ్రూప్-2 ఎగ్జిక్యూటివ్ స్థాయి ఉద్యోగాలే అని ధీమాగా చెబుతున్నాడు.

## పేదలపక్షాన ఉండే ప్రభుత్వం టీడీపీ

ధర్మవరంటౌన్,జనవరి 29 ప్రభాతవార్త


సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీచేసిన పరిటాలశ్రీరామ్

పేదల పక్షాన ఉండే ప్రభుత్వం టీడీపీఅని వరిటాలశ్రీరామ్ అన్నారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని 34మందికి రూ.17.10 లక్షల విలువైన చెక్కులను గురువారం పరిటాలశ్రీరామ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఆరోగ్య విషయంలో ఏ కష్టం వచ్చినా సీఎం చంద్రబాబు ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారన్నారు. కొన్నిసార్లు ఎన్టీఆర్ వైద్యసేవలు అందనివారు ప్రైవేటు ఆస్పత్రులలో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా చంద్రబాబు ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు కమతంకాటమయ్య. చింతలపల్లిమహేశ్ చౌదరి, పరిశేసుధాకర్, పణికుమార్, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లిషరీప్, పోతుకుంట లక్ష్మన్న, విజయసారది. మేకల రామాంజినేయులు,బొట్టుకిష్ట, జింకలరాజన్న, పూజ మొబైల్ సాయి, కేశగాళ్లశీన తదితరులు పాల్గొన్నారు.

## సంతే కొండాపురం సచివాలయం తనిఖీ నిర్వహించిన డిడిఓ నాగేశ్వర్ రావు

బ్రహ్మ సముద్రం జనవరి 29 ప్రభాతవార్త


కొండాపురం సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం


మండల పరిధిలోని సంతే కొండాపురం సచివాలయంను డిడిఓ నాగేశ్వర రావు గురువారం సందర్శించారు అనంతరం గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలన తనికి నిర్వహించారు అనంతరం గ్రామములో గ్రీన్ అంబాసిడర్లు మరియు గ్రీన్ గార్డులు ఉపయోగించే శానిటేషన్ పరికరాలను పంపిణీ చేశారు అనంతరం వారికి సూచిస్తూ గ్రామములో వీధులను శుభ్రపరచి పొడి చెత్త. తడి చెత్తను వేరు చేసి ఎయస్ డబ్ల్యూ పిసి సెంటర్లకు తరలించి చెత్తను వేరు చేసి కంపోస్ట్ ఎరువులు తయారుచేసి కంపోస్ట్ ఎరువులు అమ్మి వాటిద్వారా వచ్చిన ఆదాయంతో పంచాయతీ అభివృద్ధికి శ్రమించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి రంగనాయకులు సర్పంచ్ వనిత మల్లికార్జున డి డి ఓ నాగేశ్వరరావు గ్రీన్ అంబాసిడర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవ్

### డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చెన్నారెడ్డి హెచ్చరి

ధర్మవరం రూరల్ జనవరి 29 ప్రభాతవార్త

ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారమే ప్రైవేట్ వైద్యశాలలు పని చేయాలని...నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చెన్నారెడ్డి హెచ్చరించారు. గురువారం ధర్మవరం ప్రభుత్వ వైద్యశాలలో పట్టణములోని ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు, యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్ సూచనలను వివరించారు. ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ లేదా క్లినిక్ రిజిస్ట్రేషన్ తో పాటు రెన్యువల్స్ కూడా తప్పనిసరిగా ఎప్పటికప్పుడు చేయించుకోవాలని తెలిపారు. అర్హత ఉన్న వైద్యులు మాత్రమే శస్త్ర చికిత్సలు, వైద్య సేవలు అందించాలని వారు స్పష్టం చేశారు.శిశు నిర్ధారణ పరీక్షలు చేసినట్లు తెలిస్తే వారిపై తగిన విధంగా చర్యలు తక్కువ అని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వైద్య సేవలో అందించాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు వారిపై క్రిమినల్ కేసు తోపాటు ఆస్పిటల్ ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అధికంగా ముందు బిళ్ళలు రాసి రోగులపై ఆర్థిక భారం మోపుతున్నట్లు ప్రజల వ్యక్తం చేస్తున్నారు. రోగం అవసరం నరికే ముందు బిళ్ళలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు నరసింహులు, సూర్యనారాయణ రెడ్డి, బషీర్, మదన్ మోహన్, ప్రసాద్ రెడ్డి, కుమార్ బాబు, మోహన్,తదితరులు పాల్గొన్నారు.


ప్రైవేట్ వైద్యులతో సమావేశం నిర్వహిస్తున్న డిప్యూటీ డిఎంహెచ్వో చెన్నారెడ్డి

